# నేడు మండలానికి మంత్రి హరీష్‌రావు రాక

**-సిద్దివినాయకుడికి మంత్రి పూజలు**

**న్యాల్‌కల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్దివినాయక ఆలయాన్ని మంగళవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు దర్శించు కోనున్నారు. ఆలయంలో ఈ నెల 24వ తారీఖు నుంచి సిద్దివినాయక 223వ జయంతి ఉత్సవాలు కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. మంత్రి హరీష్‌రావు ఉత్సవాల్లో పాల్గొని హోమాలు నిర్వహించి ఆలయ ఆవరణలో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు మంత్రి హరీష్‌రావు స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, ఎంపి బిబి పాటిల్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నియోజకవర్గ, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొననున్నారు. మంత్రి పర్యటనను పురష్కరించుకుని ఈ పాటికే జిల్లా కలెక్టర్ తగు ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు ఆదేశించిన విషయం పాఠకులకు విధితమే.




## ప్రారంభోత్సవానికి సిద్ధంగా మాడల్ మార్కెట్ కాంప్లెక్



**సంగారెడ్డి, డిసెంబరు 26, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై జహీరాబాద్ పట్టణంలోని నడి బొడ్డున 10 కోట్ల రూపాయలతో నిర్మించిన మోడల్ మార్కెట్ కమిటి కాంప్లెక్ ప్రారంభోత్సవానికి సిద్దమయింది. ఈ నెల 27న ఉదయం 11 గంటలకు మంత్రి తన్నీరు హరీష్‌రావు కాంప్లెక్స్‌ను ప్రారంభించనున్నారు. ఆదునాతన సౌకర్యాలతో జి ప్లస్ వన్‌తో నిర్మించిన కాంప్లెక్‌లో 151దుకాణాల్లో వ్యాపారాలు చేసుకునేందుకు అనువుగా నిర్మించారు. కాంప్లెక్స్‌లో రెండు లిఫ్టులు సైతం ఏర్పాటు చేశారు. 151 దుకాణాల్లో 84 సెల్యూలార్‌ల్లో వెజిటేబుల్, నాన్ వెజిటేబుల్‌కు కేటాయించగా 67 దుకాణాల్లో వ్యాపార సముదాయానికి కేటాయించారు. అదునాతనంగా నిర్మించిన కాంప్లెక్ ఇటు వ్యాపారులకు అటు పట్టణ ప్రజలతో పాటు మరో వైపు పట్టణానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చు ప్రజలకు సైతం అందుబాటులో ఉందని చెప్పవచ్చు.



దత్తగిరి ఆశ్రమంలో పూజలు చేస్తున్న శ్రీనివాస్ గుప్తా

## దత్తగిరి ఆశ్రమాన్ని దర్శించుకున్న టూరిజం చైర్మన్

**ఝరాసంగం, డిసెంబరు 26,ప్రభాతవార్త:** ఆద్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమాన్ని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా దర్శించుకున్నారు. ఆశ్రమానికి చేరుకుని శ్రీనివాస్ గుప్తాను ఆశ్రమ మర్యాదలతో వేదపాఠశాల విద్యార్థులు పుర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆశ్రమంలో దత్తగిరి మహారాజ్ శతజయంతి ఉత్సవాలు కొనసాగుతుండటంతో చైర్మన్ శ్రీనివాస్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలను, పంచ వృక్షాలను, శనైశ్వర దేవాలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు) చైర్మన్ శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో జహీరాబాద్ వస్త్ర వ్యాపారవేత్త అల్లాడి వీరేశం, వంకటేవం, నామ రవికిరణ్ పాల్గొన్నారు.

## శగుప్తా సైఫ్ ది ఆత్మహత్య కాదు.. హత్యే

**న్యాయం చేయాలని బాధిత కుటుంబీకుల డిమాండ్**

**పోలీసులు సహకరించడం లేదని ఆవేదన**




విలేకరులతో మాట్లాడుతున్న బాధితులు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
తమ కూతురు శగుప్తాసైఫ్ అత్మహత్య చేసుకోలేదని ముమ్మాటికి హత్యేనని మృతురాలి తండ్రి సైపుద్దీన్, సోదరుడు షోయబ్‌లు తెలిపారు. గత 15 రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలోని ఖాదర్‌పూరకు చెందిన వివాహిత శగుప్తా సైఫ్(21) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందిన విషయం తెలిసిందే!.. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిద్దిపేట పట్టణానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ (విద్యుత్‌శాఖ)కు చెందిన రియాజుద్దీన్‌కి శగుప్తా సైఫ్‌ను ఇచ్చి అన్ని కట్న కానుకలతో వివాహం జరిపించామన్నారు. వివాహం జరిగిన కొద్ది నెలలకే కట్నం సరిపోదని భర్త రియాజ్ వేధింపులకు గురి చేయడం ప్రారంభించారని తెలిపారు. రెండు నెలల క్రితం రూ. 6 లక్షలు ఇవ్వడంతో అవి సరిపోలేదని తెలపడంతో రూ. 3 లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేసినట్లు వారు తెలిపారు. తమ కూతురు శరీరంపై ఎర్రటి గుర్తులు గుర్తించామని ఇది ముమ్మాటికీ భర్త రియాజ్, కుటుంబీకులు చేసిన హత్యేనని అరోపించారు. శగుప్తాసైప్ మృతిపై అనుమానాలు ఉన్నాయని కనీసం పోలీసులకు సమాచారం అందించకుండానే మృతదేహాన్ని కిందికి దించారని తెలిపారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టిన 15 రోజులు అవుతున్న నిందితున్ని అరెస్టు చేయడం లేదన్నారు. తమకు న్యాయం జరగాలని సిద్దిపేట వన్‌టౌన్ పోలీసులు ఏమాత్రం సహకరించడం లేదన్నారు. నిందితున్ని అరెస్టు చేయకుండా అధికార పార్టీకి చెందిన మైనార్టీ నాయకలు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తమకు న్యాయం జరిగే వరకు విడిచే ప్రకసక్తి లేదని నిందితున్ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## మంత్రిని కలిసిన టిపిటిఎఫ్ నాయకులు

**భాస్కర్‌రెడ్డి,రాములు,తిరుపతిరెడ్డి**

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**
టిపిటిఎఫ్ ఎల్లా వేళాల విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జి.తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నమల్ల రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి హరీష్‌రావును కలిసి ఒడి సౌకర్యం కల్పించినందుకు టిపిటిఎఫ్ అధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ములుగు మండలం క్షీరసాగర్ ఉన్నత పాఠశా లలోపని చేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలని సిద్దిపేట అర్బన్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రానగర్‌కు వర్క్ అడ్జస్ట్మెంట్ కింద డిప్యూటేషన్‌పై నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. క్షీరసాగర్ పాఠశాలలో తెలుగు, అంగ్లం మాధ్యమాలలో 271 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయురాలు పదో తరగతి అంగ్ల మాధ్యమమునకు జీవశాస్త్రం బోధిస్తున్నారని రాబోవు రెండు నెలల్లో పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో డిప్యూటేషన్‌పై వేరే పాఠశాలకు పంపించడం వలన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే ఉపాధ్యాయురాలి డిప్యూటేషన్ ఉపసంహరించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా పక్షణ మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఏ.రమణ, వేణుగోపాల్, విజయేందర్‌రెడ్డి, సత్యనారాయణ, రాంరెడ్డి, జనార్ధన్‌రెడ్డి,తిరుపతి, మల్లేశం,పద్మయ్య, విష్ణువర్ధన్, మహేందర్‌గౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, సాదత్ అలీ, యూసుఫ్, హరి, నరేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న టిపిటిఎఫ్ నాయకులు

# అకస్మాత్తుగా.. ఆరోగ్య మంత్రి

## గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి తనిఖీ
## దవాఖానాలో సౌలత్‌లపై ఆరా
## వైద్యులు సమయపాలన పాటించాలి

**గజ్వేల్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):** సర్కారు దవాఖానలో సౌలతులు ఎట్లా ఉన్నాయి, కెసిఆర్ కిట్టు ఇచ్చారా, మొదటి గంటలో బిడ్డకు తల్లిపాలు ఇస్తున్నారా అని ఆప్యాయంగా గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీలతో మంత్రి హరీష్ రావు మాట్లాడారు. సోమవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలు కలియ తిరుగుతూ పోషెంట్లతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్యుల పనితీరు, సమయపాలనపై ఆరాతీశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అంటే నమ్మకం పెంచేలా అన్ని సౌకర్యాలు కల్పించామని, ఆ దిశగా వైద్యులు ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో మొబైల్ ఎక్స్‌రేను ఎందుకు ఉపయోగంలోకి తేవడంలేదని ఆసుపత్రి ఆర్ఎంఓను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు. గర్భిణీలను ఆసుపత్రికి తీసుకువచ్చే ఆశ, ఏఎన్ఎంలకు ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.

**బెడ్‌షీట్స్ మారుస్తున్నారా... స్కానింగ్ చేస్తున్నారా...**

ఎక్కడి నుండి వచ్చారమ్మా.. ఆసుపత్రిలో సౌలత్‌లు ఎలా ఉన్నాయ్, కెసిఆర్ కిట్టు ఇచ్చారా, స్కానింగ్ తీశారా, మందులు బయట తెచ్చుకున్నారా ఇక్కడే ఇచ్చారా అంటూ ఆసుపత్రిలోని బాలింతలతో, పేషెంట్‌లతో ఆత్మీయంగా మాట్లాడగా దవాఖానలో సౌలత్‌లు మంచిగున్నాయి, కెసిఆర్ కిట్టు ఇచ్చారు, ఏఎన్ఎం ఆసుపత్రికి తీసుకువచ్చింది, ఆసుపత్రిలో అన్ని సేవలు బాగున్నాయంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఇవన్నీ సౌకర్యాలు ఎవరు ఇస్తున్నారని మంత్రి నవ్వుతూ అడగగా ఇంకెవరు సార్ కెసిఆర్, మీరే హరీష్‌రావు సార్ కదా అంటూ సమాధానం ఇచ్చారు. మందులు బయట తెచ్చుకోవద్దని, స్కానింగ్ ఇక్కడే ఫ్రీగా చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాసుపత్రిలో సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

**ఆరోగ్య మంత్రి వచ్చి ఆశ్చర్యం కలిగించారు**

అనుకోకుండా సామాన్యుడిగా ఎమర్జెన్సీ వార్డులోకి వచ్చి డాక్టర్ ఎక్కడ అని అడిగే సరికి వైద్యుల్లో ఒక్కసారి ఆశ్చర్యాన్ని కలిగించింది. స్వయంగా ఆరోగ్య మంత్రి హరీష్‌రావు స్వయంగా ఆసుపత్రిని తనిఖీ చేయడంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. సుమారు 15 నుండి 20 నిమిషాల పాటు ప్రభుత్వాసుపత్రిలో కలియతిరుగుతూ రోగుల బాగోగులను తెలుసుకున్నారు. మంత్రి హరీష్‌రావు ఆసుపత్రిలో పర్యటించడంతో కాసేపు వైద్యుల గుండెల్లో రైల్లు పరిగెత్తినట్లు అయ్యింది. స్థానిక ప్రజాప్రతినిధులకు సైతం సమాచారం లేకుండా మంత్రి హరీష్‌రావు ఆసుపత్రిని అకస్మిక తనిఖీ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

## దాచారంలో దొంగల బీభత్సం

**- 9.5 తులాల బంగారం అపహరణ**

**బెజ్జంకి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** తాళం వేసి ఉన్న ఇంటి తలుపులు పగులగొట్టి 9.5 తులాల బంగారాన్ని దొంగలు అపహరించిన సంఘటన సోమవారం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు జంగపల్లి పద్మ, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన జంగపల్లి లచ్చయ్య పద్మ దంపతులు కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి శుక్రవారం హైదారాబాద్‌కు వెళ్లినట్లు తెలిపారు. తిరిగి అదివారం మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులతో పాటు ఇంట్లోని బీరువా తలపులు బద్దలకొట్టి ఉండగా బీరువాలో వెతకగా బీరువలో ఉన్న 9.5 తులాల బంగారం కనిపించకపోవడంతో ఇంట్లో దొంగతనం జరిగిందని వెంటనే పోలీసుకు సమాచారం అందించినట్లు తెలిపారు. వెంటనే ఎస్ఐ నరేష్‌రెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి వేలి ముద్రలను సేకరించారు. అలాగే రూరల్ సీఐ జానకీరాంరెడ్డి సోమవారం సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల నుంచి వివరాలను సేకరించారు. గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటమన్నారు.

## దాయాదుల మధ్య పోరు.. వ్యక్తి ఆత్మహత్య

**కొల్చారం, డిసెంబర్26 ప్రభాతవార్త:** అన్నదమ్ముల మధ్య తగాదాలతో వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం కొల్చారం మండలం నాయిని జలాల్‌పూర్ గ్రామ శివారులో వెలుగు చూసింది. మృతుని బంధువులు, కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం.. పోతిరెడ్డిపల్లి తండాకు చెం దిన బానోత్ శంకర్ (45), అతని సోదరులకు మధ్య తరచూ గొడ వలు జరుగుతుండేవి. ఈ క్రమంలో ఆదివారం కూడా ఇద్దరు అన్న దమ్ముల మధ్య గొడవలు జరిగాయి. దీంతో మనస్తాపం చెందిన శంకర్ ఇంట్లో నుంచి ఆదివారం రాత్రి బయటకు వెళ్లి తండా సమీ పంలోని జలాల్‌పూర్ శివారులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శంకర్ కోసం సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు గాలించగా నాయిని జలాల్‌పూర్ శివారులో చెట్టు ఉరేసుకుని మృతి చెందాడు. మృతుని భార్య గామని ఫిర్యాదు మేరకు ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

### ప్రజా సమస్యల పరిష్కారం కోసం

# సీపీఐ రాజీలేని ఉద్యమాలు

**జిల్లా కార్యదర్శి మంద పవన్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ రాజీలేని ఉద్యమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని అ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సోమవారం పార్టీ 98 అవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి జెండాను అవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి అవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీపీఐ పార్టీకి త్యాగాల చరిత్ర ఉందన్నారు. 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో సీపీఐ పార్టీ అవిర్భావించిదన్నారు. నాటి నుంచి నేటీ వరకు 97 యేండ్లుగా 4 సమసమాజ స్థాపన కోసం ఉద్యమిస్తుందన్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించడంలో సీపీఐ అ గ్రగామిగా నిలిచిందన్నారు. దున్నేవాడిదే భూమి అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి నిజాం నవాబుల మెడలు వొంచి పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత సీపీఐదేనని తెలిపారు. దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడి అనేక ఫలితాలను సీపీఐ సాధించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషిచిందన్నారు. ప్రభుత్వాలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. పేదల పక్షన పోరాటాలు చేస్తున్న సీపీఐకి ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు లక్ష్మణ్, శంకర్, బన్సీలాల్, చంద్రం, జేరిపోతలు జనార్ధన్, ఏఐటీయూసి నాయకులు సంపత్, సంగెం మధు, మిట్టపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి మంద పవన్

**బెజ్జంకిలో..**

సీపీఐ పార్టీ 98వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ అధ్వర్యంలో జెండా అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఎకైక పార్టీ సీపీఐ అన్నారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ ప్రజల పక్షణ నిలవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు ఏఐవైఎఫ్ నాయకులు నిమ్మ ధర్మారెడ్డి, పండగ పర్శరాములు, బోనగిరి శ్రావణ్, దొంతరవేని మహేష్, కుంభం రాములు, గంగుల బాలయ్య, కల్లూరి బాలమల్లు, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్ రూమ్‌లకు భూమి లాకున్నారంటూ ..

# యువకుడి ఆత్మహత్య

**- ఇదే సమస్యపై మృతుడి తండ్రి కలెక్టర్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం**

**- మృతదేహం తరలించేందుకు పోలీసులు లాఠీఛార్జ్, బోర్పట్లలో ఉద్రిక్తత**

**హత్నూర, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**
హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన జక్క నందకిషోర్ (20), సోమవారం ఊరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతని ఆత్మహత్యకు మం డల టిఆర్ఎస్ నాయకుడు, హత్నూర సొసైటీ చైర్మ న్ బొర్పట్ల గ్రామానికి చెందిన దుర్గారెడ్డి కారణమని, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటీంబీకులు, బంధుమిత్రులు సోమవారం నర్సాపూర్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై మృ తదేహంతో బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాతో ప్రధాన రహదారిపై ఇరువైపుల వందలాది వాహనాలు నిలిచిపోయాయి. బోర్పాట్ల గ్రామ పరిధి లోని 379 సర్వే నెంబర్‌లోని తమ వ్యవసాయ భూమిని డబల్ బెడ్ రూమ్‌ల నిర్మాణం కోరకు దు ర్గారెడ్డి ప్రోధ్బాలంతో లక్కున్నారని, తామకు అన్యా యం చేస్తున్నారని తమకు న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, హత్నూర తాహసి ల్దార్ కార్యాలయానికి ఎన్ని వినతులు ఇచ్చిన సమ స్యను పరిష్కరించకుండా తమ భూమిలో డబల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాలు చేపట్టడంతో తమకు న్యా యం జరగదని, తామ వ్యవసాయ భూమి తమకు దక్కదని మనస్థాపానికి గురై నందకిషోర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుని కుటుంబీకులు పేర్కొన్నారు. తమ కుమారునికి మృతికి కారకుడైన దుర్గారెడ్డిపై కఠిన చర్యలు తీసు కోవాలని, దుర్గారెడ్డికి వత్తాసు పలికిన తాహసిల్దార్ పద్మావతి, ఎస్ఐ లక్ష్మారెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అండ దండలతో దుర్గారెడ్డి పేద కుటుంబాల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని వారు దుయ్యబట్టారు. తమ కుమా రుని మృతికి దుర్గారెడ్డి బాధ్యుడని వారు ఆరోపించారు. తమకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆపేదిలేదని వారు స్పష్టం చేశారు. దుర్గారెడ్డి ఒంటెత్తు పొకడలకు తమ ఒక్కగానొక్క కుమారుడు నందకిషోర్ బలిఅయ్యాడని కుటుంబీకులు ఆరోపించారు. మృతదేహంతో ధర్నాచేస్తున్న విషయం తెలు సుకున్న హత్నూర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. సంఘటన విషయం తెలుసుకున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు ఆందోళ చేస్తున్న వారివద్దకు చేరుకొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. నందకిషోర్ మృతికి కారకుడైన హత్నూర సొసైటి చైర్మెన్ దు ర్గారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికార పార్టీ అండదండలతో దుర్గారెడ్డి ఆగడాలు మితిమిరిపోయాయని ఇతని ఆగడాలకు తాహసిల్దార్ పద్మావతి, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు వత్తాసు పలుకుతున్నారని వారు ఆరోపించారు. తమ వ్య వసాయ భూమి దుర్గారెడ్డి దౌర్జన్యాంగ లాక్కుంటున్నాడని తమకు న్యాయం చేయాలని మృతిని తండ్రి జక్క మల్లేశం గత నెల ఆగష్టు 29వ తేదీన సం గారెడ్డి కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో అక్కడ ఉన్న సిబ్బంది అప్రమత్తమై అతనిపై నీళ్లుపోసి ఆత్మహ త్యను నివారించారు. ఆరోజు నుంచి జక్క మల్లేశం అతని కుటుంబ సభ్యులు కలెక్టర్ కార్యాలయానికి, తాహసిల్దార్ కార్యాలయానికి ఎన్నిసార్లు తిరిగిన సమస్య పరిష్కారం జరగలేదు. దుర్గారెడ్డి తమ భూ మిని దౌర్జన్యంగా భూమి కబ్జాచేశాడని హత్నూర పోలీస్ స్టేషన్‌లో, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని, కానీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అతనిపై చర్యలు తీసుకున్నట్లయితే ఈ రోజు తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చేది కాదని మృతుని తల్లిదండ్రులు రోది స్తూ వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని తరలించే పోలీసులు పూనుకోవడంతో మృతుని కుటుంబీకులకు పోలీసులకు మధ్య తీవ్ర వాదోపవాధనలు చోటుచేసుకున్నాయి. ఘటన కారుకుడైన దుర్గారెడ్డిని పిలిపించాలని వారు డిమాండ్ చేశారు. దుర్గారెడ్డి డౌన్.. డౌన్... ఎమ్మెల్యే డౌన్.. డౌన్.. అంటూ నినాదాలు చేశారు. పోలీసులు నచ్చజెప్పిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో గుమిగూడిన ప్రజలను చెదరగొట్టెందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. అనంతరం మృతదేహాన్ని తరలించారు. పటాన్‌చెరు డిఎస్పీ ఆధ్వర్యంలో ఇద్దరు సిఐలు, ఎస్ఐలు, పో లీస్ ప్రత్యేక బలగాలు సంఘటన స్థలానికి చేరుకున్నారు.



మృతదేహంతో ఆందోళ చేస్తున్న కుటుంబీకులు

## పాతబస్తీ నాలాలపై జీహెచ్ఎంసి దృష్టి పెట్టాలి

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



సమావేశంలో ప్రసంగిస్తున్న పి.సాయిబాబా

ధర్నాచౌక్, డిసెంబర్ 26, ప్రభాతవార్త: చాక్నావాడి నాలా ఘటన జరిగిన తరువాత అయినా జీహెచ్ఎంసీ నాలాలపై దృష్టి పెట్టాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోషామహల్‌లోని చాక్నావాడి నాలా పై స్లాబు పడిపోవటం జీహెచ్ఎంసీ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. పాతబస్తీలో ఉన్న నాలాలపై ఉన్న స్లాబులు చాలా వరకు చెన్నారెడ్డి పాలనలో నిర్మించారని, పర్యవేక్షణ లేక ఇవి శిధిలావస్థలో ఉన్నాయని అన్నారు. జీహెచ్ఎంసీ వీటిపై దృష్టి పెట్టి, హెచ్చరిక బోర్డులు పెట్టి, భారీ వాహనాలు ఈ నాలాలపై రాకుండా చూడాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు నాలాలపై అక్రమ నిర్మాణాలు ఆదాయ వనరుగా మారాయని, దాని ఫలితంగా గతంలో డబీర్‌పుర బ్రిడ్జ్ కూలిందని, నేడు చాక్నావాడి నాలాపై స్లాబు పడిపోయిందని ధ్వజమెత్తారు. ఆదాయ వనరులుగా సీఆర్ఎంపీ, ఎస్ఎన్‌డిపి లపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలు పరిష్కారం చేయటంలో లేదని, ప్రధాన ప్రతిపక్షం బీజేపీ కూడా కౌన్సిల్ సమావేశంలో ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయటంలో పూర్తిగా విఫలమయిందని ఆరోపించారు. తక్షణమే చాక్నావాడి ఘటనపై పూర్తి పారదర్శక విచారణ చేపట్టి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, నాగు నగేష్, కే.డి.దినేష్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు

**మహంకాళి దేవాలయ మాజీ ఛైర్మన్ పోగుల వెంకటరమణారెడ్డి**

నాచారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త: నాచారం డివిజన్‌లోని రాంరెడ్డినగర్, ఓల్డ్ నాచారం విలేజ్‌లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు ఎమ్మెల్యే, కార్పోరేటర్‌కు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని నాచారం మహంకాళి దేవాలయ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోగుల వెంకటరమణారెడ్డి ఆరోపించారు. సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించకుంటే తాను బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడంతో పాటు రాజకీయాల నుంచి తప్పుకుంటానని హెచ్చరించారు. రాంరెడ్డినగర్, ఓల్డ్‌విలేజ్‌లల్లో ఆరు ఇంచుల వాటర్ లైన్ సమస్య, అండర్ గ్రౌండ్ లీకేజీ సమస్య, రోడ్లు, రెయిన్ వాటర్ సమస్యలపై ఇప్పటికి వందలసార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని వాపోయారు. గతంలో టీడీపీ హయాంలో చేసిన పనులు మాత్రమే ఇక్కడ కనిపిస్తున్నాయని టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ ఒక్క పనికూడా ఇక్కడ కాలేదని ఆయన ఆరోపించారు. సోమవారం తాను స్వయంగా ఎమ్మెల్యేకు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేసినట్లు వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి తాను పార్టీలో ఉండటంతో తనకు స్థానికులు సమస్యలను చెప్పడం జరిగిందని వాటిని ఎమ్మెల్యే, కార్పోరేటర్ దృష్టికి తీసుకువెళ్లినా వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించడంలో తాను విఫలమైనందుకు ఓల్డ్ విలేజ్, రాంరెడ్డినగర్‌లల్లో తిరుగలేని పరిస్థితి నెలకొందన్నారు. స్వంత పార్టీనేతలపై ఇలా బీఆర్ఎస్ నాయకుడు ఆరోపనలు చేయడంతో స్థానికంగా తీవ్ర చర్చనియాంశం అయ్యింది.

## సుమధురభరితం నిత్యనూతనం 'మహాభారతం'

**వీక్షకులను ఉత్తేజపరుస్తున్న మహాభారతోపన్యాస లహరి**

రవీంద్రభారతి, డిసెంబరు 26 ప్రభాతవార్త : తెలుగు మహాభారత సహస్రాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జంటనగరాల ప్రముఖ సాహితీ సాంస్కృతిక సంస్థ యువభారతి నిర్వహణలో మహాభారతోపన్యాస లహరి శీర్షికన వారంరోజులపాటు జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా 3వరోజు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేదభారతి వ్యవస్థాపకుడు రేమెళ్ళ అవధానులు మహాభారత సహస్రాబ్ది సంవత్సరంగా 2022ను ఎలా గుర్తించారో సహేతుకంగా, పకడ్బందీ, సాక్ష్యాధారాలతోసహా స్పష్టంగా నిరూపించారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ మహాభారతము-వేదాంతము అనే అంశంపై మాట్లాడుతూ మహాభారతాన్ని తెనిగించడంలో నన్నయ, ఎర్రన, తిక్కనలు ఎలా వేదాంతాన్ని ప్రణాళికాబద్ధంగా ఏవిధంగా ప్రతిపాదించారో సవివరపరిచారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో యువభారతి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఫణీంద్ర, నాగేశ్వరరావు, సమావేశకర్త విశ్వనాథం, సభ్యులు వెంకటరావు, అశ్వినీకుమార్, రవీంద్ర తదితరులు, అధికసంఖ్యలో ఆధ్యాత్మికప్రియులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంను "హస్తగతం" చేసుకొని తీరుతాం

**కాంటెస్టెడ్ ఎమ్మెల్యే జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే జ్ఞానేశ్వర్ ముదిరాజ్

నార్సింగి, డిసెంబర్ 26 ప్రభాత వార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంను "హస్తగతం" చేసుకొని తీరుతామని కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం గండిపేట్ మండలంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంను ఏర్పాటు చేశారు. మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ సమావేశానికి హాజరై రేవంత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని, జై కాంగ్రెస్.. జైజై కాంగ్రెస్... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా అందరం సమిష్టిగా కష్టపడి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్, నార్సింగి, మణికొండ, శంషాబాద్ మున్సిపాలిటీల్లో శంషాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని, గడప గడపకు తిరిగి ప్రజలందరిని చైతన్యవంతులను చేద్దామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలు, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన సంక్షేమాభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తే ఈ దఫా కాంగ్రెస్ జెండాను ఎగురేయడం తథ్యమని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా మనమంతా సైనికుల్లా పని చేద్దామని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, మణికొండ ఛైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ముంగి జైపాల్‌రెడ్డి, ఫయాంభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ మేనల్లుడు హత్య కేసులో ఇద్దరు అరెస్ట్



విలేకర్ల సమావేశంలో కేసుకు వివరాలు వెల్లడిస్తున్న దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య

చార్మినార్, డిసెంబరు 26 ప్రభాతవార్త : ఎంఐఎం కార్పొరేటర్ మేనల్లుడు హత్య కేసులో ఇద్దరు నింధితులను భవానీనగర్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబధించిన వివరాలను సౌత్‌జోన్ డిసిపి పి.సాయి చైతన్య సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. లలితా బాగ్ డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ ఆజం షరీఫ్ అక్క కొడుకైన సయ్యద్ ముర్తుజా అనాస్ కార్పొరేటర్‌కు తోడుగా ఉండేవాడు. కాగా పాతబస్తీ ఈదిబజార్ అక్బర్ బాగ్‌కు చెందిన సులేమాన్ ఖాన్ (28), మాదన్నపేట్‌కు చెందిన అబ్దుల్ హబీబ్ ఖాన్ (24)లకు జునైద్ అనే స్నేహితుడు ఉన్నాడు. జునైద్ ఇంట్లో అద్దెకు ఉంటున్న ఓ మహిళ ఇల్లును ఖాళీ చేసే విషయంలో సులేమాన్ ఖాన్, అబ్దుల్ హబీబ్ ఖాన్‌లు కార్పొరేటర్ వద్దకు వచ్చారు. అదే సమయంలో అక్కడ ఉన్న కార్పొరేటర్ ఆజం, మేనల్లుడు అనాస్‌లకు నింధితులైన సులేమాన్ ఖాన్, అబ్దుల్ హబీబ్ ఖాన్‌ల మధ్య మార్చి నెలలో వివాదం చోటు చేసుకుంది. పాత కక్షలను మనసులో పెట్టుకున్న సులేమాన్ ఖాన్, అబ్దుల్ హబీబ్ ఖాన్‌లు అనాస్‌ను చంపాలను నిర్ణయించుకున్నారు. ఈ నెల 19వ తేదీ సాయంత్రం ఈదిబజార్‌లో ఉన్న లలితాబాగ్ డివిజన్ ఎంఐఎం పార్టీ కారా ్యలయంలో అనాస్ ఉండగా సులేమాన్ ఖాన్, అబ్దుల్ హబీబ్ ఖాన్‌లు కలిసి కత్తి, పేపర్ కంటింగ్ బ్లేడుతో దాడి చేశారు. తీవ్ర గాయాల పాలైన అనాస్ కొద్ది సేపటి తర్వాత మృతి చెందాడు. పరారీలో ఉన్న ఇద్దరు నింధితులైన సులేమాన్ ఖాన్, అబ్దుల్ హబీబ్‌లను దక్షిణ మండలం టాస్క్‌ఫోర్సు పోలీసులు, భవానీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి కత్తి, రెండు సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నింధితులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విలేకర్ల సమావేశంలో దక్షిణ మండలం టాస్క్‌ఫోర్సు సిఐ రాఘవేంద్రరావు, సంతోష్ నగర్ ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి, భవానీనగర్ సిఐ మహ్మద్ అంజాద్ అలీలు పాల్గొన్నారు.



యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణగూడ మీల్‌కోటే పార్కులో జరిగిన కార్యక్రమంలో వాకర్ అసోసియేషనన్ అధ్యక్షుడు సన్మానిస్తున్న లక్ష్మీనరసింహా భరద్వాజ, రవీందర్, రమేష్, రవి, ప్రవీణ్, రాజ్‌కుమార్ తదితరులు

## దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : మంత్రి తలసాని



దళిత బంధు ద్వారా మంజూరైన కారును అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 26 ప్రభాతవార్త: దళితులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే ఉద్ధ్యేశంతోనే సిఎం కేసిఆర్ దళిత బంధును ప్రవేశపెట్టారని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో రాంగోపాల్‌పేట్ డివిజన్‌కు చెందిన చంద్రశేఖర్‌కు దళిత బంధు పథకం కింద మంజూరైన కారును మంత్రి తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు పథకం ద్వారా 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అర్జున్, లావణ్య, శివ, రాజు, జనార్ధన్ తదతరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 2వ తేదీన పెరుమాల్ దేవాలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు



డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు ఆహ్వానపత్రికను అందజేస్తున్న పెరుమాల్ దేవాలయం ఈఓ సత్య మూర్తి, సిబ్బంది

అడ్డగుట్ట, డిసెంబర్ 26 ప్రభాతవార్త: సికింద్రాబాద్ శివాజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వేంకటేశ్వర పెరుమాల్ దేవాలయంలో వచ్చే నెల 2వ తేదీన వైకుఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఆలయ ఈఓ సత్యమూర్తి ఆధ్వర్యంలో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు గౌడ్, రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎంపీ రేవంత్ రెడ్డిలకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## సంస్కృతిక భీష్మా ధర్మారావు

**సినీ హాస్యనటుడు బ్రహ్మానందం**

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: సాంస్కృతికరత్న, ఫాస్, ఇట్‌క్లా అధినేత డాక్టర్ కె.ధర్మారావును ప్రముఖ సినీ హాస్యనటులు సాంస్కృతికరంగంలో 60 సంవత్సరాల పాటు సుధీర్ఘంగా సేవలందించినందుకుగాను ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మానందం సంస్కృతి రత్న ధర్మారావుకు స్వర్ణ ఉంగరాన్ని అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ముంబై ఆంధ్ర విద్యాసంస్థల పాలకమండలి సభ్యుడు, మహిళారత్న పి.లక్ష్మిమణిమోహనరావు, ధర్మారావు సతీమణి సూర్యకుమారి, ఎ.కోటేశ్వరరావు, బెంగుళూరు, కమల, విజయ పాల్గొన్నారు.

## ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి తరలివెళ్లిన సిపిఐ నేతలు



ర్యాలీలో పాల్గొన్న సిపిఐ నియోజకవర్గం కన్వీనర్ వెంకటస్వామిగౌడ్

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన భారీ ఎత్తున ర్యాలీలో ఆ పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ బి.వెంకటస్వామిగౌడ్ సోమవారం కార్యకర్తలు, నాయ కులతో కలిసి పాల్గొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌లకు చెందిన నాయకులు, కార్యకర్తలతో కలిసి ముగ్ధూం భవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్**



అందజేస్తున్న కార్పొరేటర్ దంపతులు

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకువరం లాంటిదని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈమేరకు సోమవారం అంబర్‌పేట్ నియోజవకర్గం, గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ నివాసి ఈ.నాగరాజు కిడ్నీ ఆపరేషన్‌కు ఇబ్బంది కలగడంతో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌ను సంప్రదిచగా కార్పొరేటర్ వెంటనే వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించి 1.50వేల ఎల్ఓసిని మంజూరు చేయించి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షునిగా బోడి అశోక్‌కుమార్ యాదవ్



బోడి అశోక్‌కుమార్ యాదవ్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

మెహిదీపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త : కార్వాన్ యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా బోడి అశోక్‌కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సోమవారం గుడిమల్కాపూర్‌లోని శ్రీకృష్ణ భవన్‌లో నిర్వహించిన యాదవ సంఘం సమావేశంలో కార్వాన్ నియోజకవర్గ యాదవ సంఘం ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ప్రతినిధులు బోడి అశోక్‌కుమార్‌ను ఎన్నుకోవడంతో యాదవ కులస్తుల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని యాదవ కులస్తులు ఐఖ్యమత్యంతో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో అఖిత భారత యాదవసభ నాయకులు చిట్టబోయిన అశోక్‌కుమార్ యాదవ్, శ్రీకృష్ణ యాదవ సేవా సమితి అధ్యక్షులు కాటం నర్సింహ్మాయాదవ్, బీజేపీ గోల్కొండ జిల్లా బాగ్ అధ్యక్షులు పాండు యాదవ్, కార్వాన్ యాదవ్ సంఘం సీనియర్ నాయకులు వాసుదేవ్ యాదవ్, నాయకులు ప్రేమ్‌కుమార్ యాదవ్, రాజ్‌గోపాల్ యాదవ్, అన్నాయాదవ్, మధు యాదవ్, లక్ష్మణ్ యాదవ్, రఘు యాదవ్, సుధాకర్ యాదవ్, సందేశ్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## కరోన నివారణకు ఉచితంగా ప్రాణయామ శిక్షణ

సైఫాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త: ప్రపంచవ్యాప్తంగా మరోసారి కరోనా వైరస్ విజృంభించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఏలాంటి భయాందోళనలు చెందరాదని కరోనా నివారణకు ఉచితంగా ప్రాణాయమ శిక్షణ ఇస్తామని పతాంజలి భారతస్వాభిమాన్ ట్రస్ట్ సీనియర్ యోగా ప్రచారకుడు ఎ.సత్తయ్యగురువు తెలిపారు. సోమవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను స్వామి రాందేవ్‌బాబా వద్ద యోగలో శిక్షణ పొందానని, 2009 నుంచి ఇప్పటి వరకు తాను అనేక పాఠశాలలు, కళాశాలలు, బస్తీలు, అనాథాశ్రమాల్లో వేలాది మందికి వివిధ అంశాలపై యోగలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. యోగలో శిక్షణ పొందిన పది మంది ఉపాధ్యాయులు తన వద్ద ఉన్నారని కరోన నివారణ కోసం తనతోపాటు వారు కూడా శిక్షణ ఇస్తారని తెలిపారు. కరోన నివారణకు ప్రాణాయమం ద్వారా శిక్షణ పొందితే వైరస్ దరిచేర దని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## కళలు, కళాకారులను ఏప్రాంతం వారైనా గుర్తించి ప్రోత్సహించాలి



గ్రామీణ కళాకారుల నృత్యప్రదర్శనలో దృశ్యం

నాంపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త : కళలు, కళాకారులు ఎక్కడి, ఏప్రాంతం వారైనా వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం బాధ్యత మనందరిపైనా ఉందని, కళలను ప్రోత్సహించే కళాపోషకులే నిజమైన జాతి నిర్మాణ కర్తలని ఎమ్మెల్యే జయపాల్‌యాదవ్, ప్రముఖ రచయిత ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డిలు అన్నారు. నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో స్వర్ణభారతి కళానిలయం 15వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వైభవంగా జరిగాయి. సభాధ్యక్షుడు హిందీభాష జాతీయ సలహాదారు డా. జగన్ కళాసంస్థలు నగర కళాకారులనే కాకుండా పల్లెలల్లోవున్న కళాకారులకు అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న ప్రముఖులు సిజిఆర్‌కె ఛైర్మన్ కె.లక్ష్మారెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీందర్, ఇమ్మడి బుచ్చయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని ఎన్.భాగన్నగౌడ్, ఎ.నర్సారెడ్డి, బెల్లంసాయిలు, కె.ప్రేమ్‌కుమార్, టి.గోపాల్, దివాకర్, సంధ్య, పేరిణి సందీప్, వి.రాంచందర్, బివిఆర్.చారి, రూప తదితరులను అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించి రాష్ట్రస్థాయి సేవారత్న పురస్కారాలను ప్రదానం చేశారు. సభకుముందు గ్రామీణ కళాకారులు లంబాడీ, పేరిణి, జానపద, సంప్రదాయ నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించి ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, నరేషాచారి, శేఖర్, శివయ్య, రమేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పించాలి



ట్రాఫిక్ అవగాహన సదస్సులో పాల్గొన్న ఎసిపి శంకర్‌రాజు, ప్రిన్సిపల్ ప్రహర్ష, విద్యార్థులు

గన్‌ఫౌండ్రి, డిసెంబర్ 26 ప్రభాతవార్త: పెరుగుతున్న ట్రాఫిక్ అనుగుణంగా ముఖ్యంగా పాఠశాల స్థాయి నుంచే బాల, బాలికలకు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పించాల్సిన అవసరం, భాద్యత ఎంతైనా ఉందని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఎసిపి శంకర్ రాజు అన్నారు. అబిడ్స్‌లోని నందిని పబ్లిక్ స్కూల్ ఆద్వర్యంలో పాఠశాల, ట్రాక్స్ ఎన్.జి.ఓ సంయుక్త ఆద్వర్యంలో పాఠశాల విద్యార్ధులకు, తల్లిదండ్రులకు ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎసిపి శంకర్ రాజు మాట్లాడుతూ మహానగరంలో రోజు, రోజు వాహనాల సంఖ్య పెరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నప్ప నుంచే పాఠశాలల్లో యాజమాన్యాలు బాల, బాలికలకు ట్రాఫిక్ పట్ల అవగాహన కల్పించే విధంగా చూడాలన్నారు. నందిని హైస్కూల్ ఛైర్మన్ ఎస్.నర్సింహులు మాట్లాడుతూ ట్రాఫిక్‌పై ప్రతి ఒకరికి అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా సోసైటి, రోడ్డు, సేఫ్టీ(ఎన్‌జిఓ) విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఉచితంగా 170 హెల్మెట్లను అందచేయడం అభినందనీయమన్నారు. తలకు హెల్మెట్లను ధరించకుండా వేగంగా వాహనాలను నడిపి అదుపు తప్పి ప్రమాద భారీన పడుతున్నట్లు తెలిపాారు. హెల్మెట్ ప్రతి వాహనాదారునికి రక్షణ కవచమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుమన్‌రెడ్డి, ప్రిన్సిపల్ ప్రహర్ష, ఎస్.ప్రతిభ, ట్రాక్స్ ప్రతినిధులు అనురాధ, రాజేష్‌నిమ్‌కార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో "పంచవటి బుక్ స్టాల్ "



బుక్‌ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన స్టాల్

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: పంచవటి స్పిరిట్యువల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరుగుతున్న బుక్‌ఫెయిర్ 2022లో స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు ఆర్.సత్యనారాయణ శర్మ తెలిపారు. బుక్‌ఫెయిర్‌లోని స్టాల్ నెంబర్ 62 లో తమ పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. వేదాంతము, యోగము, తంత్రము, జ్యోతిష్య శాస్త్రం, వీరవిద్యలు, ప్రత్యామ్నాయ వైద్యవిధానాలలో లబ్ధప్రతిష్టులైన సత్యనారాయణ, భారతదేశంతోపాటు అమెరికాలలోనూ ఫౌండేషన్ కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఆయన రచనలు శ్రీవిద్యారహస్యం, లలితా సహస్రనామ రహస్వార్థ ప్రదీపిక, తారాస్తోత్రం, జాబాల దర్శనోపనిషత్తు, దత్తాత్రేయ యోగాశాస్త్రం, మహాస్మృతి ప్రస్థావన సూత్రం, మోగకుండలినీ ఉపనిషత్తు, శాండిల్యోపనిషత్తు, నాదబిందూపనిషత్తు, వరాహోపనిషత్తు, గోరక్ష సంహిత, సిద్ధసిద్ధాంత పద్ధతి, ధ్యానబిందూపనిషత్తు, ఆరు యోగోపనిషత్తులు, యోగా యాజ్ఞ వల్కము, వైద్య జ్యోతిష్యము, పతంజలి సూత్రమలు, ఆధ్యాత్మిక జ్ఞాననిధులుగా చదువరులను ఆకట్టుకుంటున్నాయి.

## ప్రొఫెసర్ వినయ్‌బాబుకు బిటిఎఫ్ మద్దతు

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎస్సీ, ఎస్టీ, బిసి టీచర్ల అభ్యర్థిగా జేఎన్‌టియు రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎ.వినయ్‌బాబుకు మద్దతిస్తున్నామని బహుజన టీచర్స్ ఫెడరేషన్ తెలిపింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాసమావేశంలో పలుటీచర్స్ సంఘాలు పాల్గొన్నాయి. ఈసందర్భంగా బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్, ప్రధాన కార్యదర్శి ఎన్.యాదగిరిలు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన ఉపాధ్యాయ సంఘాలన్నీ కేవలం ఓసిలను ప్రోత్సహిస్తూ బడుగు బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నాయన్నారు. అందుకే తమ మద్దతు బిసిఅభ్యర్థి వినయ్‌బాబుకు ఇస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు గజ్జెల యాదయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్.దామోదర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం.కవిత, ప్రధాన కార్యదర్శి యాదయ్య పాల్గొన్నారు.

## పండుగులను గౌరవిస్తున్న గొప్ప నాయకుడు కెసిఆర్



కిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 26ప్రభాతవార్త: సంప్రదాయ పండుగులను గౌరవిస్తున్న గొప్ప నాయకుడు, ముఖ్యమంత్రి కెసిఆర్ అని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్ అన్నారు. కిస్మస్ పండుగను పురస్కరించుకుని రాంకోఠి చర్చిలో జరిగిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చిపాధర్ ఆశీష్‌కుమార్ యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మీసాక్రాంతి, ఆర్.వినోద్‌కుమార్, సాయిబాబా, బాలముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి



వంగవీటి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త : కెపిహెచ్‌బి 4వ ఫేజ్‌లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగారావు 34వ వర్ధంతి సందర్భంగా సోమవారం కూకట్‌పల్లికి చెందిన పలువురు బిజెపి నాయకులు వంటవీటి మోహనరంగారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతంరెడ్డి, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మగ్ధూమ్, సీనియర్ నాయకులు కుమారస్వామి, డివిజన్ మహిళా నాయకులు జ్యోతి, లక్ష్మిలు పాల్గొన్నారు.

## ఆరెకటికల కులస్తులకు సర్కారి మాంసం దుకాణాలను కేటాయించాలి

**ఆరెకటిక మాసం వృత్తిదారుల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్**

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఆరెకటికల కులస్తులకు సర్కారి మాంసం దుకాణాలను కేటాయించాలని ఆరెకటిక మాంసం వృత్తిదారుల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'సర్కారి మాంసం దుకాణాలపై' ఆరెకటిక మాసం వృత్తిదారుల రౌండ్‌టేబుల్ సమావేశం జమాల్‌పూర్ బాల్‌రాజ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నేతలు జెఎస్‌వి.శివప్రసాద్‌జీ, డాక్టర్ ఎస్.విజయభాస్కర్, గోగికార్ రాజు, కె.శేఖర్జీ, రతన్‌లాల్, జె.శివ, కె.జహంగీర్, హెచ్.సురేందర్, ఈ సందర్భంగా సమావేశంలో డిమాండ్లను ఆమోదించారు. ముఖ్యమైన జీవనోపాధిమార్గాలు, వృత్తులు పరిరక్షించదానికి తమ సంఘాల సూచనలు, సలహాలు తీసుకుని మార్గదృకాలు, విధి విధానాలను రూపొందించి ఆరెకటిక కులస్తుల జీవన ప్రమాణాలు పెంపొందించాలని సమావేశం కోరింది. అన్ని కులసంఘాలతో జేఏసీ ఏర్పాటు చేయడం, మాంసం వృత్తి మన జన్మహక్కు, మాసం శుద్ధిప్లాంట్లు కమేళాల నిర్వహణ ఆరెకటికలకే ఇవ్వాలనే అంశాలపై సమావేశం చర్చించింది.

## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును స్వాగతించిన ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది సందర్భంగా సోమవారం హైదరాబాద్ వచ్చిన నేపథ్యంలో హాకింపేట్ విమానాశ్రయంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి కెసిఆర్‌లతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

## స్వామి వారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి : జంపనప్రతాప్

కంటోన్మెంట్, డిసెంబర్ 26 ప్రభాతవార్త: అయ్యప్పస్వామిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోనె మ్మంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బోయిన్‌పల్లికి చెందిన బిజెపి నేత కపిల్‌బరాబరి గురు స్వామి ఆధ్వర్యంలో సోమవారం రాయల్ ఎన్‌క్లేవ్‌లో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ, స్వామి వారి విగ్రహా గజారోహణం, ఊరేగింపులో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఫక్రొద్దీన్‌కు అభినందిస్తున్న మంత్రి హరీష్‌రావు

## బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఫక్రొద్దీన్

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు ఫక్రొద్దీన్‌ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులుగా రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నియమించారు. ఈ మేరకు సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఫక్రొద్దీన్‌కు నియమకం పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఫక్రొద్దీన్ మాట్లాడుతూ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగాన్ని మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తానన్నారు. మైనార్టీల కోసం సర్కారు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షుడిగా నియమించిన మంత్రి హరీష్‌రావుకు, సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, ముస్లిం నాయకులు తదితరులు ఉన్నారు.

## తొగుటలో క్రీడా పోటీలు ప్రారంభం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ కర్ణాకర్‌రెడ్డి

**తొగుట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీయడానికి నెహ్రూ యువ కేంద్రం అధ్వర్యంలో క్రీడ పోటీలు నిర్వహిస్తుందని ఎస్ఐ కర్ణాకర్‌రెడ్డి అన్నారు. తొగుటలో సోమవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపొటములు సహజమని ఓటమిని స్పూర్తిగా తీసుకొని గెలుపు కోసం కృషి చేయాలన్నారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తేవాలన్నారు. ఒలంపిక్ అసోసియేషన్ కో-కన్వీనర్ విభీషణ్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, పీఈటీ రమేష్, భరత్‌రెడ్డి, అశోక్, వాలంటర్ పరమేష్, యువజన సంఘం అధ్యక్షులు సిలివేరి నరేష్, రమేష్, కళ్యాణ్‌దాస్, సాగర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన నాందేడ్ పారిశ్రామికవేత్తలు

### త్వరలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



మంత్రిని కలిసిన నాందేడ్ పారిశ్రామికవేత్తలు

నాందేడ్‌జిల్లాలో బిఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు పార్టీ కార్యాలయం ప్రారంభించేందుకు సిద్దంగాఉన్నామని మహారాష్ట్రకు చెందిన నాందేడ్ పారిశ్రామికవేత్తలు సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో హరీష్‌రావును కలిశారు. నాందేడ్‌కు చెందిన పారిశ్రామికవేత్తలు గోపాల్ గోరింటాల్, మహేంద్ర సిద్దార్ధ్, బోగ ప్రకాష్, మెరుగు విజయ్, దినేష్ రాంబివాల్ తదితరులు మంత్రి హరీష్‌రావును కలిసి బిఆర్ఎస్ పార్టీలో పని చేయడానికి అవకాశం కల్పించాలన్నారు. నాందేడ్ జిల్లాలో తెలంగాణ ప్రజలు లక్షకు పైగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ బూర మల్లేశం, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, సంగుపురేందర్, భద్రయ్య తదితరులు ఉన్నారు.

**బిఆర్ఎస్ పార్టీకి విఠలాపూర్ ముదిరాజ్ సంఘం విరాళం**

కాగా చిన్నకోడూరు మండలం విఠలాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రూ.25వేల విరాళం మంత్రి హరీష్ రావుకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇ.శ్రీనివాస్ ఉన్నారు.

## తిరుముల శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



తిరుముల శ్రీవెంకటేశ్వరస్వామి సన్నిధానంలో పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. తిరుమల చేరుకున్న ఎమ్మెల్యే ఉదయం వీఐపీ విరామసమయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట పాపన్నపేట వైస్ ఎంపీపీ విశ్వవర్ధన్‌రెడ్డి, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు రంగన్నగారి రాజిరెడ్డి ఉన్నారు.

## నేడు నీటి సరఫరా బంద్

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మెదక్ పట్టణానికి సరఫరా అగు మిషన్ భగీరథ మంచినీటికి సంబంధించిన ప్రధాన పైప్ లైన్ మరమ్మత్తులు జరుగుతున్నందున నేడు మెదక్ పట్టణంలోని మంచినీటి సరఫరా నిలపివేయడం జరుగుతుందని మెదక్ మున్సిపల్ కమీషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమును మెదక్ పట్టణ ప్రజలు గ్రహించి సహకరించాలని ఆయన కోరారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, డిసెంబర్ 26 .ప్రభాతవార్త:** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటాదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని ఆమె నివాసంలో పలువురి బాధితులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. నర్సాపూర్ మున్సిపాలిటీలోని జగన్నాథరావుకాలనీకిచెందిన గౌస్‌మియాకు 35 వేలు, అహ్మద్‌నగర్‌కు చెందిన బాధితుడికి 35 వేల చెక్కును అందించగా ఇతర మండలాలకు చెందిన పలువురి బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె అందజజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిఎం రిలీప్ ఫండ్ పేదలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, కాజీపేట సుధాకర్‌రెడ్డి. జెడి మహ్మద్, డైరక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి,జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మున్సిపల్ పాలకవర్గం వార్డుల పర్యటన

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**

రామాయంపేటమున్సిపాలిటీలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. దీనికోసం ప్రతి సోమవారం ఒక వార్డు చొప్పున పర్యటన చేస్తున్నామని ఆయన తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం చేపట్టిన ప్రతి సోమవారం-ఒక వార్డు పర్యటన కార్యక్రమం నేడు తొమ్మిదవ సోమ వారంకొనసాగింది. అందులో భాగంగా పాలకవర్గం 2వ వార్డు పరిధిలోని కోమటిపల్లి, కోమటిపల్లి గిరిజన తండా, రామాయంపేట గిరిజన తండా, వడ్డెర బస్తీలలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలోని సమస్యలను పూర్తిస్థాయిలో తీరుస్తామని, సమస్యల స్వీకరణ పూర్తిచేసిన తర్వాత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని, ఇప్పటి వరకు పర్యటించిన వార్డులలో చాలా వరకు పరిష్కారం అయినట్లు చైర్మెన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. కాగా రామాయంపేట తండాకు రూ. 10 లక్షలు, కోమటిపల్లి తండాకు రూ. 10 లక్షలు, కోమటిపల్లికి రూ. 20 లక్షల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. అందులో రూ. 15 లక్షలు ఎస్‌సి, ఎస్‌టీ సబ్‌ప్లాన్ నిధులు కాగా, రూ. 25 లక్షలు టీయూఐఎఫ్‌సీ నిధులని తెలిపారు. కాగా వడ్డెర బస్తీలో పర్యటిస్తున్న చైర్మన్‌కు బస్తీ వాసుల విన్నపం మేరకు సొంత వార్డులోని నిధులలోనుండి 2 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పైనిదులతో వార్డులోని సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. పనులు కూడా వారం రోజులలో ప్రారంభం అవుతాయన్నారు. అంతే కాకుండా వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా, వీధి దీపాలు, మురికి కాలువల నిర్మాణం, అవసరమున్న వీధులలో సీసీ రోడ్లు తదితర విషయాలలో పనితీరు మెరుగుపరుచుటకుగాను సత్వర చర్యలు చేపడతామన్నారు. స్వల్ప కాలిక సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్నామని, దీర్ఘ కాలిక సమస్యలు మున్సిపాలిటికి మంజూరు కాబడిన నిధులను బట్టి,పాలకవర్గం అందరి సమక్షంలోనే చర్చించి, నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అధికారుల సలహాలతో ఒక క్రమ పద్దతిలో సమస్యలన్నింటిని పూర్తిచేస్తామన్నారు. కాగా 2వ వార్డులో ప్రజలనుండి వచ్చిన ప్రతి సమస్యను వింటూ పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. యాదగిరి, 2వ వార్డు కౌన్సిలర్ రమావత్ సుందర్‌సింగ్,కౌన్సిలర్స్ చిలుక గంగాధర్, బొర్ర అనిల్‌కుమార్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, నాయకులు సరాఫ్ శ్యామ్, దేవుని రాజు, కోమటిపల్లి సిద్దారెడ్డి, కొక్కు ప్రవీణ్, మంగ్యా, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పోచమ్మల పద్మ, ప్రభాకర్, మనోజ్, రమేష్, ప్రవీణ్‌తోపాటు వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు వార్డు ప్రజలు, పలువురు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న చైర్మెన్ జితేందర్‌గౌడ్,పాలకవర్గం



వినతి పత్రం అందిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్

## డబుల్‌బెడ్ రూం ఇళ్ల కేటాయింపులో అవకతవకలపై సర్వేచేయాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి

**హుస్నాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** డబుల్‌బెడ్‌రూం కేటాయింపులో జరిగిన అవకతవకలపై మరోసారి సర్వే చేయించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడిపె మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులతో కలసి ధర్నా నిర్వహించి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కట్టించే డబుల్ బెడ్‌రూం ఇండ్లు అర్హులైన పేదలకే అందించాలని,ఇంతకు ముందు చేసిన సర్వే కాకుండా రీ సర్వే చేసి లబ్ధిదారులను గుర్తించాలన్నారు. అంతేకాకుండా పేదల ఫిర్యాదులు స్వీకరించేందుకు 10రోజుల గడువు ఇవ్వాలన్నారు. అర్హులకు అన్యాయం జరిగితే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జాగిరి సత్యనారాయణ, సంజీవరెడ్డి, సుదర్శనచారి, పద్మ, నగాం రాజ్‌కుమార్, స్వాతి,నవ్య పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ, పోచమ్మ జాతర ఉత్సవాలు

**నర్సాపూర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో శ్రీముత్యాలమ్మ, శ్రీపోచమ్మ జాతర ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారి కళ్యాణం కనుల పండుగగా జరిగింది. సాయంత్రం శ్రీశీతలామాతకు, నల్ల పోచమ్మ దేవతలకు బోనాలను ఊరేగించారు. ఈసందర్బంగా అమ్మవార్లకు ఒడి బియ్యాన్ని నింపి మొక్కులు తీర్చుకున్నారు. కాగా నేడు మంగళవారం అగ్ని గుండాలు, బండ్లు తిరుగుట, గొర్రె పొటేళ్ల బండి ఊరేగింపు, రాత్రి సమయాల్లో కోలాటం, వీధి భాగవతం ఆట ప్రదర్శనలు నిర్వహిస్తుండగా బుధవారం పాచిబండ్లు తిరుగుట, పోతరాజుల విన్యాసాలు, రంగం ఎక్కుట వంటి కార్యక్రమాలతోపాటు రాత్రి కోలాటం, వీధి బాగవతం ప్రదర్శన కార్యక్రమాలుంటాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. జాతర ఉత్సవాలకు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో హాజరై అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంజులరెడ్డి

**హుస్నాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** పట్టణంలోని సిద్దేశ్వర స్వామి గుట్టపై వెలిసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా సామాజికసేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి హాజరై అయ్యప్ప స్వాములకు బిక్ష,అన్నదానం కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

**హుస్నాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** శీతాకాల విడిది కోసం సోమవారం హైదరాబాద్‌కువచ్చిన గవర్నర్ ద్రౌపతిముర్మును హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్, సిఎం కేసిఆర్‌తో కలసి మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**మిరుదొడ్డి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన యాదగిరి ప్రమాదవశాత్తు మరణించారు. అలాగే అదే గ్రామానికి చెఉందిన సాయి కృష్ణ ఆత్మహత్య చేసుకోవడంతో ఈ విషయం తెలుసుకున్న ఎంజెబి ట్రస్టు వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మద్దుల నాగేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ట్రస్టు ప్రతినిధులు బాధిత కుటుంబాలకు రూ. 5వేల చొప్పున అర్థిక సహాయం అందించారు. పేదలను అదుకోవడమే ట్రస్టు లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు పోతరాజు రవీందర్, చందా రాజు, స్వామి, గణేష్, జాకీర్, ఇమ్రాన్, గోపాల్‌రెడ్డి, చిన్న రమణి, నర్సింలు, రమేష్ పాల్గొన్నారు.

## స్టేషన్ రైటర్ అనిల్‌కు సిపి ప్రశంస పత్రం

**హుస్నాబాద్, డిసెంబరు 26,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పయ్యావుల అనిల్‌కుమార్ సేవలను గుర్తించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత సోమవారం రోజున సిద్దిపేటలో ఆయనకు ప్రశంస పత్రాని ్న అందించి అభినందించారు. అనిల్‌ను అభినందించిన వారిలో అడిషనల్ డిసిపి సందెపోగు మహేందర్ ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

**నిజాంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి చెక్కులను సోమవారం జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ ఆయన స్వగృహంలో లబ్ధిదారులకు అందజేశారు. నార్లాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తంకు రూ. 38 వేలు, బోయిని శ్రీలతకు రూ. 30 వేలు, నర్సింలుకు రూ. 8,500, చల్మెడ గ్రామానికి చెందిన తుమ్మల శివయ్యకు రూ. 14,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్లపూర్ ఎంపిటీసీ రాజిరెడ్డి, ఉప సర్పంచులు తుమ్మల రమేష్, సంజీవులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం అందజేత

**మెదక్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం ఆధీనంలో ఉన్న గోశాల లోని గోమాతల సంరక్షణార్థం ఉసిరికపల్లి గ్రామానికి చెందిన గుండు వేణు కుమార్ రూ. 20 వేల విలువ చేసే పశుగ్రాసాన్ని సోమవారం గోశాలకు అందజేశారు. గోశాల ట్రస్టు సభ్యులు, పర్యవేక్షకులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్త కోరిక మేరకు పశుగ్రాసం అందజేశారు. గోమాతల ఆశీర్వాదం వేణుగోపాల కుటుంబానికి



కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

## కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ

**కోహెడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కూరెళ్ల గ్రామం నుంచి వడ్డెరకాలనీ మీదుగా లంబాడి తండాకు వెళ్లే రోడ్డులో రూ.35 లక్షలతో నిర్మించ తలపెట్టిన కల్వర్టు నిర్మాణానికి ఎంపిపి కె.కీర్తి సురేష్, జడ్పీటిసి నాగరాజు శ్యామల మధుసూదన్, సర్పంచ్ గాజుల రమేష్ చేతుల మీదుగా సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వర్టు లేక పోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు విన్నవించగా ఆయన వెంటనే స్పందించి మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో కల్వర్టు నిర్మాణానికి రూ. 35 లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. కూరెళ్ల గ్రామానికి చెందిన రైతులు, తండావాసుల చిరకాల కోరిక కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్, సహకరించిన మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు లావుడ్య నముకు ధర్మయ్య, మార్గం తిరుపతి, గాజుల రవీందర్, ఇట్టవేణి రేణుకకొమురయ్య, ఈగ మల్లయ్య, చిట్యాల లక్ష్మీ శంకరయ్య, సంపంగి రామచంద్రం, కుమారస్వామి, తిప్పారపు శ్రీకాంత్, ఎల్లయ్య, గాజుల మల్లయ్య, గాజుల వెంకటయ్య, గాజుల సత్తయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హోంగార్డు మృతి

**హుస్నాబాద్, డిసెంబరు 28 ప్రభాతవార్త :** గుండెపోటుతో హోంగార్డు మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ సర్కిల్‌లో చోటు చేసుకుంది. సిఐ డ్రైవర్‌గా విదులు నిర్వహిస్తున్న హోంగార్డు దిగంబర్‌కు ఆదివారం గుండెనొప్పి లేవడంతో కుటుంబ సభ్యులు హన్మకొండ లోని మ్యాక్‌కేర్ ఆసుపత్రికి తీసుకెల్లగా చికిత్స పొదుతూ దివంగర్ మృతి చెందారు. హోంగార్డు మృతిపట్ల సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. దివంగర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్ వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన అంత్యక్రియల నిమిత్తం సిఎఆర్ హెడ్ క్వార్టర్ ఆర్ఎస్ఐ రంజిత్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవిందర్‌రెడ్డి డిపార్టుమెంట్ తరుపున 10వేల సహాయాన్ని అందజేశారు. అంత్యక్రియల్లో పాల్గొన్న వారిలో జిల్లా హోంగార్డు అసోసియోషన్ ప్రెసిడెంట్ షాకీర్, హోంగార్డు నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం పదిలం



మాట్లాడుతున్న స్వామి శ్రీ మీనాక్షిదాస్ బోధ్‌గిరి

**మర్కుక్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):** యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని స్వామి శ్రీమీనాక్షిదాస్ బోధ్‌గిరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో మహనిర్వాణ యోగా ఆసనాలు ప్రాణాయామం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దాస్ బోధ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ వేయడం ద్వారా ఆరోగ్యం మానసిక ఉల్లాసం ఆనందం కలుగుతుందని, ఆరోగ్యమే మహా భాగ్యమని ఆహార నియమాలు పాటిస్తూ యోగ చేయాలని, యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఉదయం యోగా ఆసనాలు ప్రాణాయామం అలవర్చుకోవాలని భారతదేశ సనాతన యోగ ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయని, ఆరోగ్యానికి యోగా చక్కటి పరిష్కారం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అశోక్, అచ్చంగారి భాస్కర్, అరుణనర్సింలు, ఉపసర్పంచ్ స్వామి, నాయకులు రాంరెడ్డి, రవి, శ్రీనివాస్, చంద్రం, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## మాధవానంద సరస్వతి స్వామికి పాద పూజ

**కొల్చారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం ఆరుగొండ అశోక్, లీలా దంపతులు శివలింగానికి అభిషేకంతోపాటు పూజలు నిర్వహించారు. అనంతరం మాధవానంద సరస్వతిస్వామికి పాద పూజ నిర్వహించారు. శివాలయంలో భక్తులు శివలింగంతో పాటు మాధవానందస్వామి పాదులకు మొక్కులు చెల్లించుకున్నారు. మురళీపంతులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి మాట్లాడుతూ భక్తులు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు బొజ్జ వెంకటరమణ, జూలకంటి సంగమేశ్వర్, వడ్ల ప్రభాకర్, వీర స్వామి, దేవన్నగారి శేఖర్, సంజీవరావు, చౌరిగా భాస్కర్, నింగోళ్ల చెన్నయ్య, తమ్మలి సంతోష్, పాండురంగాచారి, తమ్మశెట్టి కృష్ణమూర్తి, మహిళా భక్తులు తదితరులు ఉన్నారు. జనవరి 1వ తేదీ ఆదివారం తొగుట స్వామి వారి ఆశ్రమంలో 1100 లీటర్ల చెరుకు రసంతో శివాభిషేకం, స్పటిక లింగంకు అభిషేకం కలదు. అట్టి మహత్తర కార్యంలో పాల్గొనాలనుకునే వారు పేర్లు ఇవ్వాలని, రూ.300 చొప్పున బస్ చార్జి ఉంటుందన్నారు.

## పెళ్లి కూతురుకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**వెల్దుర్తి, డిసెంబర్ 26ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మౌనిక, సుధాకర్‌ల వివాహం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు, సేవారత్న అవార్డు గ్రహీత, శివ్వంపేట మండల టీఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి సంతోష గంగాధర్ పెళ్లి కూతురికి పుస్తె మెట్టెలను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ్వంపేట, వెల్దుర్తి, కౌడిపల్లి, చిన్న శంకరంపేట మండలాల్లో పేదింటి పెళ్లి కూతుర్లకు పుస్తె మెట్టెటు బహుకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు ముక్తాబాయి, సతీష్, సంతోష్, మహేష్, విష్ణు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



న్యాయవాది మృతదేహంపై పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న

## బాధితులను పరామర్శించిన మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ న్యాయవాది దశమంతరెడ్డి భౌతికకాయానికి మంత్రి హరీష్‌రావు సోమవారం పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులను ఓదార్చి సానుభూతిని తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, సివిల్, క్రిమినల్ కేసుల్లో ప్రజలకు న్యాయం జరిగేలా న్యాయవాదిగా సేవలు అందించారని పేర్కొన్నారు. అనంతరం లోహిత్‌సాయి ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరబత్తిని జనార్ధన్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జనార్ధన్‌కు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, పాల సాయిరాం, కడవెర్గు రాజనర్సు ఉన్నారు.
ఫోటో రాయపోల్-1;బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నేత

**రాయపోల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మండలపరిధిలోని అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత పసుపునూరి బుచ్చిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిందం రాజ్‌కుమార్ సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నమ్మిన సిద్దాంతాల కోసం పనిచేసిన వ్యక్తి బుచ్చిరెడ్డి అని కొనియాడారు. ఆయన మృతి బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు అని గుర్తు చేశారు. పరామర్శించిన వారిలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## బొడ్మట్‌పల్లి పెట్రోల్ బంక్‌లో మోసం

**టేక్మాల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**



పెట్రోల్ బంకులో వినియోగదారులు ఆందోళన చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి ఇండియన్ పెట్రోల్ బంక్‌లో మోసం చేస్తున్నరంటూ సోమవారం వినియోదారులు ఆందోళన చేశారు. వివరాల్లోకి వెళ్లితే ఇలా ఉన్నాయి. అల్లాదుర్గం మండలం బహిరన్‌దిబ్బ గ్రామానికి చెందిన కొందరు వినియోదారులు టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి పెట్రోల్ బంకులో పెట్రోల్ పోసుకోడానికి వచ్చి రూ. 210 ఇవ్వగా కేవలం ఇలాపెట్టి తీయడంతో అనుమానం వచ్చింది. వెంటనే తమకు అనుమానం ఉందని చెప్పడంతో పెట్రోల్ పోసిన వారితోనే బైక్ నుంచి పెట్రోల్ తీయడంతో లీటర్ పెట్రోల్ తక్కువ వచ్చిందని ఆందోళనకు దిగారు. ఇదేంటని నిలదీయటంతో బంకు యాజమానితో మాట్లాడితే తక్కువగా వచ్చిందా వంద రూపాయలు తీసుకెళ్లండి అనడంతో వినియోదారులు ఒకింత ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 100కు ఫోన్ చేసి బొడ్మట్‌పల్లి పెట్రోల్ బంకులో మోసం చేస్తున్నరంటూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంఘటన స్థలానికి పోలీసులకు చేరుకోని ఆందోళన చేస్తున్న వారినుంచి పూర్తి వివరాలను తెలుసుకోన్నారు. ఇలా కొలతల్లోనమోసం, ప్రభుత్వం సూచించిన సమయ పాలన పాటించకుండా పెట్రోల్ బంకును ఇష్టానుసారంగా నడుపుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నరంటూ వినియోదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా నడుపుతున్న బంకు నిర్వాహకులపై సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.

## షేక్ షాబుద్దీన్ దర్గాలో సునీతా లక్ష్మారెడ్డి ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**కొల్చారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని షేక్ షాబుద్దీన్ దర్గాలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంగాయిపేట గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి షేక్ షాబుద్దీన్ దర్గా వద్ద న్యాజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె ముందుగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజులకాశీనాథ్, జెడ్పీటీసీ మాఘమాల సంతోష్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, సర్పంచి పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌గుప్త, బీఆర్ఎస్ నాయకులు రవితేజారెడ్డి, ఎంపీటీసీ ఎల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, వడ్ల ప్రభాకర్, దేవన్నగారి శేఖర్, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, బాగారెడ్డి, వెంకటేశం, నాగురి మనోహర్, పాండ్ర శ్రీనివాస్, మంన్నె రాములు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రవీణ్‌ను పరామర్శించిన టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెల్లూరు గ్రామానికి చెందిన ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. సోమవారం టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ప్రవీణ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ప్రవీణ్‌కు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, నాయకులు నిరంజన్‌రెడ్డి, భిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అశోక్‌గౌడ్‌ను సైతం వారు పరామర్శించారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I, 3rd floor, Triveni complex, ABIDS AT HYDERABAD**

**OA 309/2021**

UNION BANK OF INDIA .....Applicant
Vs
M/s Sri Chaitanya Industries & others ...Defendant

To,
1. M/s Sri Chaitanya Industries Rep. by its Managing Partner. Mr Venkatesam Vanaparthy, Sy No. 268, NH -44, Malaipet Village, Yeldurthy Mandal, Medak District, Telangana -502 255
2. Mr Venkatesam Vanaparthy - Managing Partner S/o Ramachandraiah, Aged about: 60 Years, Occ: Business, H No. 1-3-71, Fathe Nagar Medak - 502 110.
3. Mr Nacham Ramesh - Partner S/o Venkata Krishnaiah, Aged about: 61 Years, Occ: Business, H No. 2-5-40, Big Bazar, Medak 502 110.
4. Yerramalli Sudhakar- Partner, S/o Anjaiah Aged about: 63 Years, Occ: Business, H No. 3-8-12, Busagadda, Near Old Bus Stand Medak-502 110.

Please take notice that the Applicant Bank filed above O.A. against you the defendant for recovery of **Rs.3,67,81,705/-**against the person and properties of the Defendant jointly and severally with further interest from the date of O.A. to till the date of realization. The O.A is posted to 19-01-2023 for your appearance. You are required to appear before the Hon'ble Tribunal on **19-01-2023** at 10-30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

**//BY ORDER OF THE REGISTRAR//**
**REGISTRAR**
**Debts Recovery Tribunal-1**
**Hyderabad**



కాంగ్రెస్ యూత్ జోడో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టరు పి.సంజీవరెడ్డి

## జోడో పోస్టర్లు ఆవిష్కరణ

**సంగారెడ్డి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియో జవర్గంలో ప్రతి బూత్ లేవల్‌లో యూత్ కాంగ్రెస్ యూవకులు చురుగ్గా పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చే యాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. సోమ వారం ఖేడ్‌లో డాక్టరు పి.సంజీవరెడ్డి స్వగృహంలో యూత్ కాంగ్రెస్ జోడో బూత్ జోడో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో యువకులు కాంగ్రెస్ పార్టీ నిర్వహి స్తున్న సమావేశాల్లో యువకులు చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలు పునిచ్చారు. నియోజవర్గంలో ప్రతి బూత్‌లో ఐదుగురిని నుంచి ఎక్కువ మందిని నియమించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాల ను వీరు వివరిస్తారన్నారు. ప్రతి యువకులు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్య క్రమాల్లో పాల్గొని ఖేడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండాను ఎగురవ యాలని ఆయన యూవకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరాథోడ్,కాంగ్రెస్ పార్టీ నాయులు గుండేరావు, యాదవరెడ్డి, నారాయణజాదవ్, యూత్ కాం గ్రెస్ నాయకులు లోకేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీదర్‌రెడ్డి, రాజు, జ్నానేశ్వ ర్‌పాటిల్, పండరిరెడ్డి, అశోక్‌రావు, నరేష్‌యాదవ్, సంగన్నయాదవ్, కృష్ణ, అర్జున్,రాంచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే సేవా సమితి సంగారెడ్డి జిల్లా సెక్రటరీగా రాజరత్నం

**సంగారెడ్డి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** అంబేద్కర్ పూలే సేవా సమితి సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరిగా డి.రాజరత్నంను నియ మించినట్లు అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీమ్, ప్రధాన కార్యదర్శి వై.పండరీలు అన్నారు. సోమవారం నారాయణఖేడ్‌లో అంబేద్కర్ పూలే సేవా సమితి కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో రహీమ్, పండరీలు మాట్లాడుతూ జిల్లా స్థాయి లో మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చే స్తామన్నారు. సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ పులే సేవా సమితి సెక్రటరీగా రాజర్నతంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజార్నతం మాట్లాడుతూ నాపై నమ్మకంతో సంగారెడ్డి జిల్లా సెక్రటరీగా నియమిం చినందుకు రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు, రాష్ట్ర కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి బైండ్ల కృష్ణ, ఖేడ్ డివిజన్ అధ్యక్షులు ఎస్.నర్సింలు, డివిజన్ ప్రధాన కార్యదర్శి షఫీలు పాల్గొన్నారు.

## అయ్యప్ప కాలనీలో వ్యక్తి అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సం గారెడ్డి పట్టణంలోని అయ్యప్ప కాలనీకి చెందిన బాబు సంగప్ప (45) అదృశ్యమైనట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ యస్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఇన్స్‌పెక్టర్ కథనం ప్రకారం...మతి స్థిమిత్తం అంతగా లేని సంగప్ప ఈ నెల 5వ తారీఖున ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి ఎవరికి చె ప్పాపెట్టకుండా బయటకు వెళ్లి ఇంటికి తిరిగిరాలేదన్నారు. సంగప్ప కోసం కుటుంబ సభ్యులు బంధువులు, సన్నిహితులు, స్నేహితుల వద్ద అచూకి కోసం వెతికినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇంట్లో నుంచి వెళ్లిపో యిన సంగప్ప పట్టణంలోని బైపాస్ రోడ్డులోని శివటిఫిన్ సెంటర్‌లో సప్లయర్‌గా పని చేసినట్లు తెలిసిందన్నారు. కొన్నాడు టిఫిన్ సెంటర్‌లో పని చేసి అక్కడి నుంచి కూడా వెళ్లిపోయాడన్నారు. అదృశ్యమైన సంగప్ప భార్య సునిత ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అదృశ్యమైన వ్యక్తి ఆచూకి కానవస్తే సంగారెడ్డి పట్టణ పోలీసు ఠాణా 08455-276333, ఎన్స్‌పెక్టర్ 8712656718 కు సమాచారం అందించాలని శ్రీదర్‌రెడ్డి వివరించారు.

## రేపు మరకత లింగేశ్వరస్వామి ఆలయంలో క్షరాభిషేక లక్షపుష్పార్చన కార్యక్రమం



మరకత లింగేశ్వరస్వామి ఆలయం దృశ్యం

**హుస్నాబాద్,డిసెంబరు26,ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ మరకతలింగేశ్వరస్వామి ఆలయంలో బుధ వారం క్షీరాభిషేక లక్షపుష్పార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర గెజిటెట్ సంఘం అధ్యక్షులు,ఆలయ అధ్యక్షులు అయిలేని శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అశోక్ తెలిపారు.ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేసి కృపకు పాత్రులు కావాలని వారు విన్నవించుకున్నారు. ఉదయం ఆరు గంటలకు సుప్రభాతసేవతో ఆలయంలో ఆరంభమై స్వస్తివాచనం గోపూజ,ఫలపంచా మృత క్షరాభిసేకం,లక్షపుష్పార్చనమహోత్స వం కార్యక్రమాలు మాధవానం దస్వామి అనుగ్రహం భాషణంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనం తరం మంత్రపుష్ప,తీర్థప్రసాద వితరణ కార్యక్రము ఉంటుదని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ మర్యాల రాజారెడ్డి,ఆలయకమిటీ సభ్యులు గౌరిశెట్టి వీరేశం,చిత్తారి రవిందర్,తణుకు అంజనేయులు, పంచాయితీ మాజీ వార్డు సభ్యులు మైదంశెట్టి వీరన్న తదితరులు విన్నవించుకుంటూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

**దృష్టి లోపంతో బాధపడుతున్న వారికి పాలీతో విప్లవాత్మక మార్పులు**

దృష్టిలోపంతో బాధపడుతున్న వారికి విద్యనందించడంలో పాలీ విప్ల వాత్మక మార్పులు తీసుకువస్తోందని థింకర్ బెల్ ల్యాబ్స్ కో ఫౌండర్ సీఈఓ సంస్కృతి దాప్లీ పేర్కొన్నారు. తమమేడ్ ఇన్ ఇండియా ప్రొడక్ట్ (పాలీ)ను యాక్స సబిలిటీ విభాగంలో అత్యుత్తమ ఆవిష్కరణగా టైమ్ పత్రి క గుర్తించినట్లు థింకర్ బెల్ బృందం వెల్లడించిందన్నారు. థింకర్ బెల్ ఇటీవల విడుదల చేసిన పేటెంటెడ్ ప్రొడక్ట్ (అన్నీ)కి యూఎస్ వేరి యంట్ పాలీ. దీనిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ రెసిడెన్షి యల్ స్కూల్ ఫర్ విజు వల్లీ హ్యాండిక్యాప్ట్ వద్ద అన్ని స్మార్ట్ క్లాస్‌తోపాటు మరో రిసోర్స్ కేంద్రాన్ని నగరంలోని ఎల్‌వీ ప్రసాద్‌ఐఇనిస్టిట్యూట్ వద్ద అందుబాటు లోకి తీసుకు వచ్చామని థింకర్ బెల్ ల్యాబ్స్ కోఫౌండర్ సీటీఓ దిలీప్ రమేష్ అన్నారు.



సిద్ధివినాయకుడిని దర్శించుకుంటున్న రాష్ట్ర టూరిజం చైర్మన్ శ్రీనివాస్ గుప్తా

## సిద్ధివినాయకుడిని దర్శించుకున్న టూరిజం చైర్మన్

**-హోమాల్లో పాల్గొని పూజలు చేసిన చైర్మన్**

**న్యాల్‌కల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** మండలంలోని రేజింతల్ గ్రామ శివారు లోని శ్రీ సిద్ధివినాయక ఆలయాన్ని సోమవారం రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా దర్శించుకున్నారు. ఆలయంలో ఈ నెల24వ తారీఖు నుంచి శ్రీ సిద్ధివినాయక 223వ జయంతి ఉత్సవాలను కొన సాగుతున్న విషయం పాఠకులకు విధితమే. జయంతి ఉత్సవాలను పురస్కరిం చుకుని చైర్మన్ శ్రీనివాస్ ఆలయానికి చేరుకోగా ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ గర్బగుడిలో మడి ఆచారాలతో ఆలయ అర్చకులు మోహన్‌రావు జ్యోషి మంత్రాలు వల్లిస్తుండగా శ్రీనివాస్ ప్రత్యేక పూజా కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. ఉత్సవాలను పురస్కరించకుని ఆలయ ఆవరణలో కొనసాగు తున్న హోమాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు స్వప్న భాస్కర్, రేజింతల్ సర్పంచ్ కత్బొద్దిన్, ఆలయ కమిటి చైర్మన్ అశోక్ రేజింతల్, కార్యదర్శి అల్లాడి నర్సింలు, నాయకులు రాజేందర్‌రెడ్డి, చంద్ర కాంత్, సాయి అరుణ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేశ్, మజారోద్దిన్, జుబేర్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

### పర్యాటక ప్రాంతంగా సిద్ధివినాయకుడికి చేయూత అందించండి

**-టూరిజం కార్పోరేషన్ చైర్మన్‌కు జడ్పీటిసి స్వప్న వినతి**



టూరిజం కార్పోరేషన్ చైర్మన్‌ను సన్మానిస్తున్న జడ్పీటిసి స్వప్న దృశ్యం

తెలంగాణ కాణిపాకంగా పూజలందుకుంటున్న మండలంలోని రేజింతల్ గ్రామ శివారులో స్వయంభూవుగా వెలిసి మూడు రాష్ట్రాల భక్తులచే నిత్యపూజలందు కుం టున్న శ్రీ సిద్ధివినాయ ఆలయానికి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందేలా చేయు త అందించాలని జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు వినతి చేశారు. సోమవారం కా ర్పోరేషన్ చైర్మన్ శ్రీనివాస్ సిద్ధివినాయక ఆలయంలో కొనసాగుతున్న 223వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా జడ్పీటిసి సభ్యులు స్వప్న చైర్మన్ శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు. ఆలయానికి తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంద్రప్రదేశ్ ప్రాంతాల నుంచి భక్తులు ప్రతి మాసంలో నిర్విహించే సంకష్ట హార చతుర్థి వేడుకలకు పెద్ద సంఖ్యలో చేరుకుంటారని, అందుకు భక్తుల సౌకర్యార్థ టూరిజం సౌకర్యాలు కల్పించాలని వినతి చేశారు. జడ్పీటిసి వినతికి చైర్మన్ శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ జిల్లా మంత్రిలో చర్చించి తగు సౌకర్యాల ఏర్పాటుకు చేయుత అందిస్తామని హామి చేసినట్లు జడ్పీటిసి స్వన్న వివరించారు. ఆలయ కమిటి అధ్యక్షులు అశోక్‌రేజింతల్, కార్యదర్శి అల్లాడి నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు బోడ భాస్కర్, రేజింతల్ సర్పంచ్ కుత్బొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా గ్రామస్థుల నిరసన

**-మూకుమ్మడిగా ఇస్మాయిల్‌ఖాన్‌పేట బంద్**



సర్పంచ్ సస్పెండ్‌తో నిరసన వ్యక్తం చేస్తున్న ఇస్మాయిల్‌ఖాన్ పేట గ్రామస్థులు

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ప్రజలచే ఎన్నుకోబడిన గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌ను అకారనంగా సస్పెన్షన్ చేయడం తగదని మం డలంలోని ఇస్మాయిల్‌ఖాన్‌పేట గ్రామస్థులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ బక్క మంజుల బలరాంను డిపిఓ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ చేయడం పట్ల గ్రామస్థులు సోమవారం మూకుమ్మడిగా గ్రామంలో బంధ్ నిర్వహించారు. గ్రామంలోని వ్యాపార సముదాయాలను స్వచ్ఛందంగా బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. సర్పంచ్‌పై విధించిన సస్పెన్షన్‌ను అధికారులు ఎత్తివే యాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన కెవిపిఎస్ నాయకులు

**కంగ్టి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**

కంగ్టి గ్రామంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ సత్య నారాయణ ను కంగ్టి మండల కెవిపిఎస్ అధ్యక్షుడు రాహుల్ ఆధ్వర్యంలో సోమ వారం నాడు శాలువాకప్పి పూలమాలవేసి సన్మానించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు చట్టంపై అవగాహన చాలా తక్కువగ ఉంటుందని, పోలీస్ స్టేషన్‌కు ఎవరు వచ్చిన కూడా వారిని సముదాయించి వారికి నచ్చజెప్పి సమస్యలను పరిష్కచించేవిధంగా చూడాలని వారు ఎస్ఐను కోరారు. నిత్యం పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలని, అక్కడక్కడ దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రెటోలింగ్ రాత్రి వేళాల్లో తప్పకుండా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు రాహుల్ తో పాటు ప్రధాన కార్యదర్శి దాస్, సహాయ కార్యదర్శులు ఎస్ సిద్దు, ఎస్ విఠల్, కమిటీ సభ్యులు సుమంత్, ప్రకాస్, దశివంత్, సుధాకర్, అనిల్, నర్సింలు, రాహుల్, అబ్రహం, ఆనంద్, ఏసప్ప తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ సత్యనారాయణను సన్మానిస్తున్న కంగ్టి మండల కెవిపిఎస్ నాయకులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**అమీన్‌పూర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మా నవళికి సహోదరత్వానికి దోహదం చేశాయని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటా న్‌చెరు డివిజన్ అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సిఎస్ఐ మెథడిస్ట్‌తో పాటు వివిధ చర్చీలలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పా ల్గొన్నారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి ప్రజలందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయ న మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున నిధుల కేటాయిస్తున్నారన్నారు. దేశంలో మొట్టమొదటి సారిగా క్రిస్మస్ పండగ పురస్కరించుకుని నిరుపేద క్రిస్టియన్ల కోసం కానుకలు అందిస్తున్నారన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో క్రిస్టియన్ సంక్షేమం కోసం ఇటీవల 10లక్షల రూపాయల సొంత నిధులు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా రెండు కోట్ల రూపాయలతో క్రైస్తవ భవనం నిర్మించనున్నట్లు తెలి పారు. అన్ని మతాల సారాంశం ఒకటేనని ప్రతి ఒక్కరు ఎదుటి వారితో సోదర భావంతో మెలగాలని కోరారు. శత్రువునైన క్షమించే గుణం ఉండాలని క్రీస్తు బోధించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురం గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, కార్పోరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, పట్టణ అధ్యక్షులు అఫ్జల్, ప్రజాప్రతినిధులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనం జరుపుకుంటున్న దృశ్యం

**సంగారెడ్డి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**

సదాశివపేట మండలంలోని సరస్వతి శిశుమందిరంలో 1998-99 సంవ త్సరానికి చెందిన ఏడవ తరగతి మిత్రులందరు కలిసి పూర్వ విద్యార్థుల సమ్మె ళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి అప్పటి విద్యార్థులు అందరు సంప్రదాయ దుస్తులతో విచ్చేసి సంస్కృతికి ప్రాధాన్యమిచ్చారు. అప్పట్లో వారికి బోధించిన ప్రధానాచార్యులు కారం వీరయ్య, ఆచార్యులు అంజిరెడ్డి, ఆంజనే యులు, మాతాజీలు సుశీల, మీనాక్షి, సరస్వతి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్‌లను పిలిచి వారి సమక్షంలో జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన కార్యక్ర మాలను నిర్వహించి వారికి ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను బహుకరిం చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానాచార్యులు, మాతాజీలు మాట్లాడుతూ 23సంవత్సరాల తరువాత అందరిని అప్యాయంగా ఉందని అందరు జీవి తంలో సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని ఆశీర్వదిస్తూ శిశుమంది రానికి ఎప్పుడు వస్తూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని తెలిపారు. విద్యా ర్థులు అందరికి జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులు అందరు ఆనం దంగా ఒకరిని ఒకరు పలకరించుకుంటూ వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అందరు కలిసి తమ చిన్ననాటి పాఠశాల కోసం ఏదోఒకటి చేయాలనే ఉద్దేశంతో కంప్యూటర్, ప్రింటర్‌ను పాఠశాల ప్రధానోపాద్యాయునికి అందజేశారు. అదే విధంగా ఎల్లప్పుడు ఇలాగే పూర్వ విద్యార్థుల సమ్మెళనాలు ఏర్పాటు చేసుకుంటు పాఠశాల అభివృద్ధికి తోడ్పాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

## రాష్ట్రపతికి స్వాగతం పలికిన సిఎం, ఎమ్మెల్సీ




రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న సిఎం కేసీఆర్, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రపతి హోదాలో తొలిసారిగా శీతాకాల విడిది కోసం రాష్ట్రానికి విచ్చేసిన భారత రా ష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సిఎం కెసిఆర్‌తో కలిసి ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ హైదా రాబాద్‌లోని హాకీంపేట విమానశ్రయంలో సోమవారం పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికా రు. ఈ సందర్భంగా సిఎ ం కెసిఅర్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎమె ్మల్యేలను, ఎమ్మెల్సీలను పరిచయం చేశారు.

## కాలిన గాయాలకు చికిత్స కోసం పదివేల ఆర్థిక సహాయం

**పటాన్‌చెరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** కాలిన గాయాలతో చికిత్స పొందుతన్న బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తీకి చెందిన రింగుదేవి కుమారుడు గొల్లు ప్రమాదవశాత్తు మంటలంటుకుని తీవ్రంగా గాయ పడ్డాడు. ఈ విషయం తెలిసి చలించి పోయి, వారిని పరామర్శించి ఆసుపత్రి చికిత్స కోసం ప్రముఖ సంఘ సేవకుడు సామాజికవేత్త, మానవతావాది జిజెపి సీనియర్ నేత కేజేఆర్ ఆనందకృష్ణరెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కష్టాల్లో ఉన్నప్పుడు తనవంతు సాయం చేస్తానని చెప్పడం జరిగింది.



కాలిన గాయాల చికిత్సకు ఆర్థిక సహాయం చేస్తున్న కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి



పిసిసి ఉపాధ్యాక్షులు పట్లోళ్ళ సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**కంగ్టి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**

కంగ్టి గ్రామంలోని మండల యూత్ అధ్యక్షులు కాలె రాజు తోపాటు సుమారు 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం నాడు పిసిసి ఉపాధ్యాక్షులు పట్లోళ్ళ సంజీవరెడ్డి కాంగ్రెస్ కందువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులుగా కొనసాగిన కాళే రాజు టిఆర్ఎస్ ప్రభుత్వంలో కురుమ సంఘానికి న్యాయం జరగలేక, అనిచివేతకు గురౌతున్నందున కాంగ్రాస్ పార్టీలోకి చేరామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పిసిసి ఉపాధ్యాక్షులు పట్లోళ్ళ సంజీవరెడ్డి మా ట్లాడుతూ కార్యకర్తలను బిఆర్ఎస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచే స్తుందని, మీవెంట కాంగ్రెస్ పార్టీ ఎల్లాప్పుడు మీకు అండగా ఉంటుందని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. గతంలో జరిగిన అవినీతిపై చర్చకు సిద్ధమా.. అన్నట్లు కాంగ్రెస్‌లో జరిగిన అభివృద్ధినే బిఆర్ఎస్ ప్రభుత్వం చుపె డుతుందని, గత ఎనిమిది సంవత్సరాల నుండి మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి మరణంతరం, ఉపాఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు ఇంతవరకు కూడా నెరవేర్చలేదని ఆయన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీలోని చేరిన వారిలో కాళే రాజు, తొంట విశ్వనాథ్, బురే చంద్రప్ప, వెంకట్, సిద్దు, కాళే మారుతి, తొంట మహేష్, తొంట ఉమాకాంత్, రాజు, దత్తు, భీందాస్, ఆనంద్, తొంట రగుగొండ, ప్రశాంత్, అశోక్, అనిల్, జగ్గుగొండ శివాజీ, కంగ్టి కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి వీరి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, టిపిసిసి యూత్ వైస్ ప్రెసిడెంట్ శివ రాథోడ్, మండలం లోని ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, జెడ్పిటీసీలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఔషధ పునర్వినియోగం సమయం, ఖర్చులను తగ్గిస్తుంది

**ఆఫ్రికా ప్రొఫెసర్ యశోద కృష్ణ**



అతిథ్య ఉపన్యాసంలో ఆఫ్రికా ప్రొఫెసర్ యశోద కృష్ణ తదితరుల దృశ్యం

**పటాన్‌చెరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** ఔషధ పునర్వినియోగం అనేది ఆమోదం పొందినలేదా పరిశోధనాత్మక ఔషధల కోసం కొత్త ఉపయో గాలను గుర్తించే ప్రక్రియ అని, నూతన ఔషధానలు కనుగొనే ప్రక్రియతో పోలీస్తే ఇది తక్కువ సమయం, ఖర్చుతో కూడుకున్నదని నైరైబీ (కెన్యా) లోని యునైటెడ్ స్టేట్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫె సర్ యశోద కృష్ణ జనపతి పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో 'ఔషధ పునర్వినియోగం: ఒక వ్యూహాత్మక విధానం' అనే అంశంపై సోమ వారం అతిథ్య ఉపన్యాసం చేశారు. కొత్త ఔషధాల ఆవిష్కరణ, ఇప్పటికే ఉన్న ఔషధాల వినియోగానికి సంబంధించిన కీలక అంశాలపై ఆయన లోతైన అవగాహనను ఏర్పరచారు. కరోనా వంటి కొత్త అంటువ్యాధుల వ్యాప్తి నిరోధానికి కొత్త ఔషధాల ఆవిష్కరణ, చాలా తక్కువ సమయంలో తగిన చికిత్సఆ విధనాలు, ఔషధ చికిత్సలను ఎంచుకోవడానికి ఆరోగ్య నిపుణుల ముందు ప్రత్యేకమైన సవాళ్లున్నాయని డాక్టర్ యశోద కృష్ణ పేర్కొన్నారు. ఇటువంటి స్థితలో ఔషధ పునర్వినియోగం వల్ల గణనీయ మైన పరిశోధనాసమయంతో పాటు వ్యయాన్ని కూడా తగ్గించుకోవ చ్చన్నారు. ఔషధ పునర్మిర్మాణ ప్రయత్నాలు నిర్దష్ట వ్యాధజ లక్ష్యంతో పాటు ఔషధం బహుళ ప్రయోజనాలను కూడా అందిస్తుందని ఆయన వివరించారు. తొలుత, ఫార్మశీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్, అతిథిని పరిచయం చేసి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## పూరాతన ఆలయాలకు పూర్వ వైభవం

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు నీలం మధు ముదిరాజ్**

**పటాన్‌చెరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** పురాతనాలయాలకు పునర్వైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు నీలం మధు ముదిరాజన తెలిపారు. పటాన్‌చెరు మండలం కర్దనూర్ గ్రామంలో పురాతన శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ఇలాంటి పురాతన ఆలయాలను ఆధునీకరించి పునర్వైభవం తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ ఆలయాన్ని ఆధునీకరించేందుకు తన మిత్ర బృందంతో కలిసి 25 లక్షల రూపాయలు విరాళంగా అందించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అం దిస్తున్నానని చెప్పారు. కొత్త రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కెసిఆర్ హయం లో దేవాలయాలకు పునర్వైభవం తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ ఆలయాన్ని ఆధునీకరించేందుకు తనమిత్ర బృందంతో కలిసి 25 లక్షల రూపాయలు విరాళంగా అందించన్నుట్లు తెలిపారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నానని చెప్పారు. కొత్తరాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కెసిఆర్ హోయాంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడ తనకు ఎంతో సంతోసాన్నిస్తుందని ఆయన చెప్పా రు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి విఠల్, లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకటేశ్, సిహెచ్ శ్రీనివాస్, రాములు, రాజు, రాజేష్, విజయ్, జ్ఞానేశ్వర్, మధు, దుర్గాప్రసాద్, భూపాల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్